విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 20 మార్చి, 2025 | 4 పేజీలు

జిల్లాలో 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- రైతుల ఖాతాలకు రూ.43.39కోట్లు నగదు జమ
- జాయింట్ కలెక్టర్ కార్తీక్

విశాలాంధ్ర - నెల్లూరు కలెక్టరేట్: జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 20,023 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కొల్లాబతుల కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం 3537 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 43.39కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు జేసీ తెలిపారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

వినియోగదారుల కేసుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేంటి.?

లోక్‌సభలో ఎంపి వేమిరెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: రాష్ట్రంలో వినియోగదారులకు సంబంధించికేసుల పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలు ఏమిటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం లోక్‌సభలో ఆయన పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్స్యూమర్ డిస్పోజల్ రిడ్రెసల్ కమిషన్ లో గత మూడేళ్లలో వినియోగదారుల న్యాయస్థానాల్లో 2,200 కేసులు నమోదయ్యాయన్నది వాస్తవమా అని ప్రశ్నించారు. కేసుల్లో సత్వర పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలియజేయాలని కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. గత మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ లో 2,260 కేసులు నమోదయ్యాయన్నారు. గత మూడేళ్లలో మొత్తం 1686 కేసులు పరిష్కరించబడ్డాయని వివరించారు. వినియోగదారుల వ్యవహారాల విభాగం వినియోగదారుల రక్షణ, సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని కేంద్ర సహాయ మంత్రి వివరించారు. ప్రపంచీకరణ, సాంకేతికత, ఇ-కామర్స్ మార్కెట్లు మొదలైన కొత్త యుగంలో వినియోగదారుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చే ఉద్దేశంతో వినియోగదారుల రక్షణ చట్టం, 1986 స్థానంలో వినియోగదారుల రక్షణ చట్టం-2019 రూపొందించబడిందన్నారు. వినియోగదారుల కేసుల పరిష్కారంలో వేగం పెంచేందుకు కన్ఫనెట్ పథకం కింద, జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ 10 బెంచులు, ఆంధ్రప్రదేశ 35బెంచుల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు సమకూర్చామన్నారు. అలాగే వినియోగదారుల కమిషన్లలో ఉన్న ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నాయని వివరించారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

మంత్రులు నాదెండ్ల, ఆనం

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగ దారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు సూచించారు. బుధవారం నెల్లూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఈరోజు అసెంబ్లీ లోని మంత్రి ఛాంబర్ నందు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. నెల్లూరు జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు విషయంలో గత ప్రభుత్వం శ్రద్ధ చూపలేదని దీంతో రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోతున్న విషయం ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి తక్కువ రేటుకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. ఇప్పటికే జిల్లాలో 46% వరి కోతలు పూర్తయ్యాయన్నారు. పండించిన ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి 24 గంటలలోనే డబ్బు పొంద వచ్చన్నారు. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని భరోసానిచ్చారు. ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఐదు లక్షల గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు పర్యటించి, ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించుకునేందుకు చొరవ చూపాలన్నారు. రవాణా విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. అదేవిధంగా ప్రతి మిల్లు వద్ద రెవెన్యూ సిబ్బంది ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో సంఘం,కొవ్వూరు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుతుందన్నారు. ధాన్యంకొనుగోలు జరిగిన 24 గంటల్లోనే రైతు ఖాతాలో నగదు జమ అవుతుందన్నారు. రైస్ మిల్లర్ అసోసియేషన్ తో మాట్లాడి దళారుల ప్రమేయం తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే రైతుకు ఇబ్బంది లేకుండా ప్రకాశం, బాపట్ల కందుకూరు తదితర ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మహమ్మద్ ఫరూక్, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన రెడ్డి, కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి, వెంకటగిరి ఎమ్మెల్యే కే.రామకృష్ణ, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డిలతో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ రుణాలతోనే ఆర్థిక పరిపుష్టి

- రుణాల మంజూరులో ప్రైవేటు బ్యాంకులు భాగస్వామ్యం కావాలి
- జాయింట్ కలెక్టర్ కె కార్తీక్

విశాలాంధ్ర - నెల్లూరు కలెక్టరేట్: ఎంఎస్ఎంఈ రుణాలతో అన్ని రంగాల ఆర్థిక పరిపుష్టి సాధ్యమని, ఎంఎస్ఎంఈ రుణాల మంజూరులో ప్రైవేటు బ్యాంకర్లు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం జేసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రైవేటు బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాల మంజూరులో బాగా వెనుకబడి వున్నారన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులతో పాటు ప్రైవేటు బ్యాంకర్లు కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు పూర్తి సహాయ సహకారాలు అందించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముద్ర యోజన, పిఎంఈజిపి, ఎంఎస్ఎంఈ రుణాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ రుణాల మంజూరుతోనే ఆర్థిక స్వావలంబన, ఆర్థిక పరిపుష్టి సాధ్యమన్నారు. తద్వార అన్నిరంగాల్లో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయశాఖ, మత్సశాఖ, పశుసంవర్ధకశాఖల ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలను ఆయా బ్యాంకులకు అధికారులు పంపి వున్నారని, ఈ రుణాల మంజూరులో అశ్రద్ధ తగదన్నారు. ఆయాశాఖలకు సంబంధించిన ఒక అధికారిని నోడల్ అధికారిగా నియమించి డిపార్టుమెంటు ద్వారా మంజూరయ్యే రుణాలకు సంబంధించి బ్యాంకులతో సమన్వయం చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్‌డిఎం, నోడల్ అధికారి సమన్వయంతో పనిచేసి బ్యాంకులతో సంప్రదించి లబ్ధిదారులకు రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో లబ్ధిదారులతో నిర్వహించే అవగాహన సదస్సులకు ఆయా శాఖల బ్యాంకు అధికారులు కూడా పాల్గొనాలని కోరారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నందున రైసుమిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీలు త్వరగా మంజూరు చేయాలని బ్యాంకర్లకు జేసీ సూచించారు. బీసీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. బ్యాంకర్లందరూ సమష్టిగా పనిచేసి రుణాలను సామాన్యులకు చేరువ చేయాలని ఆయన కోరారు. లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడుతూ ఈ త్రైమాసికానికి సంబంధించి రుణాల మంజూరులో మంచి ఫలితాలు సాధించినట్లు చెప్పారు. 426413 మంది రైతులకు రూ.8558 కోట్ల పంట రుణాలు (96శాతం), 23513 మంది ఎంఎస్ఎంఈ లబ్ధిదారులకు 4095 కోట్లు (85శాతం), 646840 మంది రైతులకు మొత్తం వ్యవసాయ రుణాలు రూ. 13988 కోట్లు (99శాతం), ప్రాధాన్యత రంగానికి సంబంధించి 701481మంది లబ్ధిదారులకు రూ.18569 కోట్లు (92శాతం) రుణాలు అందించినట్లు వివరించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, నాబార్డు డిడిఎం బాబు, ఆర్‌బిఐ మేనేజర్ రాజేష్, పశుసంవర్ధక, మత్స్యశాఖ జెడిలు రమేష్‌నాయక్, నాగేశ్వరరావు, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, మైనార్టీ కార్పొరేషన్ ఈడి హైపా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో జయభారత్ హాస్పిటల్ కంటి శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరుకు చెందిన నలుగురికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో నెల్లూరు నగరంలోని జయ భారత్ హాస్పిటల్ లో కళ్ళకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. పేదలకు వైద్య సహాయం అందివ్వడంలో చొరవ చూపించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఔదార్యం పట్ల కళ్ళకు శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఆస్తి విషయంలో అన్నదమ్ముల ఘర్షణ

అన్నపై తమ్ముడు దాడి

విశాలాంధ్ర - కలువాయి: కలువాయి మండలం దాచూరు గ్రామంలో ఆస్తి విషయంలో తమ్ముడు అన్న పైకత్తితో దాడి చేయడంతో బాదితున్ని పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ ప్రాదమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. దాచూరు గ్రామానికి చెందిన వెంకట రెడ్డి సుబ్బారెడ్డి అన్నదమ్ములు వీరి మధ్య ఆస్తి తగాదాలు వున్నాయని బందువులు తెలిపారు. వెంకట రెడ్డిపై తమ్ముడు సుబ్బారెడ్డి కత్తితో దాడి చేసాడని బందువులు పేర్కొన్నారు. రాపూరు సిఐ సత్యనారాయణ ఆసుపత్రిలో విచారణ వివరాలను సేకరించారు.

భూ కబ్జాదారులపై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - నెల్లూరు కలెక్టరేట్: నెల్లూరు రూరల్ మండలం, మట్టెంపాడు గ్రామంలో సర్వే నెం.3 ఇస్మా భక్తవత్సలరెడ్డి (తహశీల్దారు) , మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, మెట్టా ప్రణవ్ కుమార్ రెడ్డి ను వారి కుటుంబ సభ్యులకు చట్ట విరుద్ధంగా ఇచ్చిన 502 ఎకరములు పట్టాలను రద్దు పరిచిన ఈ భూకుంభకోణం మీద విచారణ జరిపించి మాకు న్యాయం చేయమని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. మట్టెంపాడు గ్రామ సర్వే నెం. 3 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 395 ఎకరములు కలవు. ఈ భూములు ఇనామ్ భూములుగా చూపించబడి వున్నవి. తాళ్లపూడి గ్రామానికి చెందిన మెట్టా రాజగోపాల్రెడ్డి %ూ/రా%. చెంచురెడ్డి, వారి కుటుంబం సభ్యులు వీరి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1345/1961 ద్వారా కొనుగోలు చేసియున్నారు. వీరికి అమ్మిన వారు (1) వాదారి వెంకట రమణయ్య 5/0. కళ్యాణ సుందరం, హిమాయత్ నగర్, హైదరాబాద్ (2) వాదారి రామచంద్రయ్య %ూ/రా%. కళ్యాణ సుందరం, సింద్రి ధన్బాద్ జిల్లా, బీహార్ రాష్ట్రం, (3) కాళహస్తి సుబ్రమణ్యం, 5/0. వీరరాఘవయ్య, శ్రీరామ నగరం, మద్రాసు,ఇనామ్ అబాలిషన్ చట్టం 1956 ప్రకారం ఇనామ్దారులైన, టెనెంట్ అయినా, రైతువారీ పట్టా తీసుకుని మాత్రమే అమ్మవలెను. కానీ పై ముగ్గురు వ్యక్తులు ఈ భూమితో ఎలాంటి సంబంధం లేకపోయినా చట్ట విరుద్ధంగా మెట్టా రాజగోపాల్రెడ్డి, వీరి కుటుంబ సభ్యులకు అమ్మినారు. టెనెంట్ అయితే సాగుబడి చేస్తూ ఇనామ్ చట్టం ప్రకారం , టెనెంట్ యాక్ట్ ప్రకారం, రైత్వారీ పట్టా తీసుకోనవలెను. కానీ ఈ ముగ్గురు మన రాష్ట్రంలో కాకుండా బీహార్, తమిళనాడు, హైదరాబాద్లో నివసించేవారు. వీరికి టెనెంట్ చట్టం కూడా వర్తించదు. ఇనాముదారుడు కాకపోయినా మెట్టా రాజగోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు వందల ఎకరములు మాగాణి భూములు తాళ్ళపూడి గ్రామంలో వున్నవి. ఈ భూములు సీలింగ్లో పోతాయని పథకం ప్రకారం ఈ భూములతో సంబంధంలేని వ్యక్తులతో "ఫేక్ రిజిస్ట్రేషన్" చేయించుకున్నారు. మరియు ఈ మట్టెంపాడు భూములను సీలింగ్లో గవర్నమెంట్కు సరెండర్ చేసి రూ.50,000/- లు కాంపెన్సేషన్ చెక్కు రూపంలో తీసుకున్నారు. అంటే గవర్నమెంట్ను మోసం చేసి చట్టవిరుద్ధంగా రూ.50,000/- లు తీసుకున్నారు.కావున ఈ భూములకు మెట్టా రాజగోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఏలాంటి సంబంధము ఏలాంటి హక్కు లేదు. గతములో తహశీల్దారు ధర్మయ్య, భక్తవత్సలరెడ్డి బంధువుల నారాయణ శాస్త్రులు , రంగశాస్త్రులును ఇనాందారులుగా చూపించినారు. (1) వాదారి వెంకట రమణయ్య %ూ/శి%. కళ్యాణ సుందరం, హిమాయత్ నగర్, హైదరాబాద్ (2) వాదారి రామచంద్రయ్య 8/0. కళ్యాణ సుందరం, సింద్రి ధన్బాద్ జిల్లా, బీహార్ రాష్ట్రం. (3) కాళహస్తి సుబ్రమణ్యం, 8/0. వీరరాఘవయ్య, శ్రీరామ నగరం, మద్రాసు, ఈ పై ముగ్గరికి బంధువుల నారాయణశాస్త్రులకి ఎలాంటి బంధుత్వం, ఏలాంటి సంబంధం లేదు. అయినను వారిని పై ముగ్గరిని బంధువుల నారాయణశాస్త్రులకి మోసపూరితంగా లీగల్ హెయిర్స్ గా చూపించి చట్టవిరుద్ధంగా 2010-11వ సం?లో ఇస్మా భక్తవత్సలరెడ్డి చట్టవిరుద్ధంగా 500 ఎకరములు మెట్టా రాజగోపాల్రెడ్డి (చంద్రశేఖర్రెడ్డి) వారి కుటుంబ సభ్యులకు ఇనామ్ ప్రొసీజర్ అనుసరించకుండా చట్టవిరుద్ధంగా పట్టాలు మంజూరు చేసినారు.అప్పటి కలెక్టరు శ్రీకాంత్ , జానకి, విచారణ జరిపించి తహశీల్దారు భక్తవత్సలరెడ్డి జారీ చేసిన ఆర్డర్ను , పట్టాలను అబయన్స్లో పెట్టి పట్టాలను రద్దు పరచమని సి.సి.ఎల్.ఏ. లో కేసు ఫైల్ చేసినారు.కావున దయవుంచి తమరు వై.యస్.ఆర్.సి.పి. నాయకులు చేసిన ఈ భూ కుంభకోణం వెలుగులోనికి తీసుకొని వచ్చి దీని వెనుక వున్న వ్యక్తుల మీద మరియు తహశీల్దారు భక్తవత్సలరెడ్డి మీద ప్రభుత్వంవారు చట్టరీత్యా చర్యలు తీసుకొనే మీ సహాయ సహకారాలు కోరుతున్నారు.

ఎకో టూరిజం హబ్గా తిరుపతి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో ఎక్కువ మంది పర్యాటకులు సందర్శించే ప్రాంతాలను, పర్యాటక శాఖ, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఎఫ్ఓ పి.వివేక్ తో కలిసి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు సంబంధించి అటవీశాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాను ఎకో టూరిజం ప్రమోషన్ కొరకు హబ్ అండ్ స్పోక్స్ మోడల్ పద్ధతిలో చేపట్టి పేద వర్గాల చేతివృత్తుల కళాకారులు, హ్యాండీక్రాఫ్ట్ మెన్ తదితరులకు జీవనోపాధి కల్పించే దిశలో వన ప్రసాదిని కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రచందనం మొక్కలకు జియో టాగింగ్, ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకాలు, ఎకో టూరిజం ప్రమోషన్, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద ఎర్రచందనం, వాటి ఉత్పత్తులు ముఖ్యమైన అంశాలని, ప్రజల్లో ప్రతి ఒక్కరిలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, బాధ్యత కలిగేలా అన్ని వర్గాల వారిని, కమ్యూనిటీ భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు చేపట్టి సుస్థిరమైన అభివృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కువ మంది పర్యాటకులు సందర్శించే ప్రాంతాలను గుర్తించి పర్యాటక శాఖ, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి జిల్లాను పర్యాటకరంగా అభివృద్ధి చేయడంతో పాటుగా చేతి వృత్తులవారికి, హస్తకళా కారులకు జీవనోపాధి అవకాశాలు కల్పించుటకు అటవీ, జిల్లా పర్యాటక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక శాఖ ద్వారా కల్యాణి డ్యామ్, జూపార్క్ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటక శాఖ ఆర్డీ రమణ ప్రసాద్ కి సూచించారు. చేతి వృత్తుల వారికి, హస్తకళాకారులకు ఎర్రచందనంతో వివిధ రకాల బొమ్మలు తయారు చేసి వారు విక్రయించుకొనేందుకు పర్యాటక ప్రాంతాలలో స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన చార్జీలు తగ్గించాలని, కరెంట్ బిల్లులను దగ్ధం చేసిన సిపిఎం

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, కరెంటు బిల్లులలో వివిధ రకాల పేర్లతో మోపుతున్న అదనపు భారాలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తూసిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు మినీ బైపాస్ మిలీనియం సబ్ స్టేషన్ వద్ద ప్రజలతో కలిసి కరెంట్ బిల్లులను దగ్ధం చేసిన సిపిఎం నాయకులు, కార్యకర్తలు. నెల్లూరు సిటీలో 53 యూనిట్లకు 687రూపాయలు కరెంటు బిల్లు విధించారు. యూనిట్కు 14రూపాయలు చొప్పున బిల్లు విధించారు. భూమ్మీద ఎక్కడ కూడా ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం విధించిన యూనిట్ రేటు ఉండబోదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదనపు భారాలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి వేల కోట్ల రూపాయలు ప్రజలపై మోపుతున్నారునారా లోకేష్ సూచనల మేరకే ప్రజలతో కలిసి స్మార్ట్ మీటర్లు పగలగొడతాం. తక్షణమే స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు ఆపలి ఇంధన సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, సర్వీసు చార్జీలు రకరకాల పేర్లతో మోపుతున్న అదనపుభారం ప్రభుత్వమే భరించాలి సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఇతర నాయకులు నాగేశ్వరరావు, సూర్యనారాయణ లతోపాటు పలువురు ప్రజా సంఘ మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.

టగ్ ఆఫ్ వార్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి టీమ్ ఘన విజయం

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శాసనసభ్యుల క్రీడా పోటీలు అలరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం జరిగిన ఎమ్మెల్యేల క్రీడా పోటీలలో టగ్ ఆఫ్ వార్ పోటీలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జట్టుఘన విజయం సాధించింది.

ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించిన సాదినేని నిఖిల్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల సి ఎస్ సి విభాగం ప్రొఫెసర్ సాదినేని శ్రీనివాసులు కుమారుడు సాదినేని నిఖిల్ చౌదరిలి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం కళాశాల మేనేజ్మెంట్, అధ్యాపక బృందానికి గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రామయ్య మాట్లాడుతూ, "నిఖిల్ చౌదరి ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. ఎమ్ బి బి ఎస్ పూర్తిచేసి, ఆ తర్వాత సాఫ్ట్వేర్ ఇంజనీర్గా స్థిరపడిన నిఖిల్, విద్యపై తన అపారమైన ఆసక్తితో దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోటీదారులను అధిగమించి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించడం అద్భుతమైన విషయం" అని అన్నారు.అలాగే సి ఎస్ సి విభాగంలో సాదినేని శ్రీనివాసులు కృషి మరువలేనిది అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఈ విజయాన్ని ఘనంగా గుర్తిస్తూ, లిసాదినేని నిఖిల్ చౌదరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "ఇది మా కళాశాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది. నిఖిల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం" అని వారు తెలిపారు. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది శాదినేని నిఖిల్ చౌదరి భవిష్యత్కు శుభాకాంక్షలు తెలిపారు.

పది పరీక్షలకు 99శాతం హాజరు

విశాలాంధ్ర - నెల్లూరు కలెక్టరేట్: పదో తరగతి పరీక్షలకు బుధవారం 98.92 శాతం హాజరయ్యారని డిఇఓ బాలాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 28,485మంది పరీక్షలకు సమాయత్తం కాక బుధవారం 28,176మంది హాజరయ్యారని ఆయన తెలి పారు. 39మంది ఆబ్సెంట్ అయ్యారు నిర్ధయించిన విసిటింగ్ అధికారులు డిఎల్ఓ ఆరు సెంటర్లను డిఈఓ 8సెంటర్లను ఫ్లైయింగ్ స్క్వాడ్ 56సెంటర్లను మొత్తం 70 బైసెం టర్లను తనిఖీ చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

ఎంపీ మాగుంటను పరామర్శించిన కొండ్రెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ని నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి బుధవారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఒంగోలు ఎంపీ మాగుంట ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్నేహపూర్వకంగా విజయ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి కలసి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని పరామర్శించిన వారిలో వైసీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏంబేటి ఏసునాయుడు, వైవిరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు ఉన్నారు.

కండలేరు రిజర్వాయర్‌ని సందర్శించిన చెన్నై మెట్రో వాటర్ బృందం

విశాలాంధ్ర - రాపూరు: మండలంలోని కండలేరు రిజర్వాయర్‌ను బుధవారం చెన్నై మెట్రో వాటర్ బృందం, పిడబ్లూడి కలసి సందర్శించడం జరిగింది. సందర్శన అనంతరం టిజిపి ఎస్ఈతో ఏప్రిల్ 2025 నుంచి చెన్నైకి తాగునీరు కోరటం జరిగింది. టిజిపి ఎస్ఈ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సీఈ జానకి సిఆర్, డబ్బులూ ఆర్‌డి, ఎస్ఈ మహేష్ నాగార్జున, పాలేర్ బెసిన్ సర్కిల్, ఈఈ తిలయ్ బాసిక్, కృష్ణా వాటర్ సప్లై ప్రాజెక్టు, ఎఈఈ పిఆర్ రాజా, ఏఈ ఎం భరత్, టీజీపీ నెల్లూరు టీమ్ ఎస్ఈ ఎన్ రాధాకృష్ణా రెడ్డి, ఈఈ విజయకుమార్ రెడ్డి, డివైఈఈ విజయ జయరామిరెడ్డి, కెసిఆర్ డ్యామ్ ఎఈ తిరుమలయ్య ఎఈఈ అనిల్ కుమార్, ఎఈ శ్రీనివాసరావు, ఎఈఈ అనిల్ బాబు పాల్గొన్నారు.

టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నెల్లూరులో సంబరాలు నిర్వహించారు. స్థానిక వేదయపాలెం సెంటర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర చంద్రబాబుకి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసారు. ఎస్సీ వర్గీకరణతో అన్ని కులాలకు న్యాయం చేసేలా క్యాబినెట్ నిర్ణయం స్వాగతిస్తున్నాం..- రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రిపోర్టుకు క్యాబినెట్ ఆమోదం ఆనందదాయకం- ముఖ్యమంత్రి చంద్రబాబుకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదానికి కృషి చేసిన రాష్ట్ర విద్య. ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకుని ఆనంద వ్యక్తం చేసిన టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు దేగ రవి రాఘవేంద్ర లుమాతంగి కృష్ణ. దేగ రవి రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కుడుముల సుబ్బారావు, పలిగళ్ళ పెంచలయ్య, కువరపు నాగేశ్వరరావు, నందిపాటి ఇజ్రాయిల్, చల్లా భాస్కర్, శ్యాము. బిరుదోలు సుభాష్, గీతాకృష్ణ, పద్మ, తోడేటి మురళి, తాటిపర్తి బాబు, పదార్తి నరసింహులు, సుమన్, కొత్త చిన అంజనేయులు, ప్రసాద్, వేణు, సునీల్, చేవూరు మారుతి, వెంకట్, నాగార్జున, ఎన్ గోపి, నందిపాటి మల్లికార్జున, ఎం మహేష్, నాగేంద్ర, టిడిపి దళిత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కలువాయి: కలువాయిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సచివాలయాల సిబ్బందికి, ఫిజియోథెరపీ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పని ఒత్తిడి, మరియు ఆరోగ్యపరమైన సమస్యలు, వాటిని ఏ విధంగా నివారించాలని, రోజు వ్యాయామాలాంటివి అలవాటు చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మల్లీ శెట్టి రమేష్ బాబు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

3వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి: ఎఐకెఎంఎస్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ 3వ, మహాసభలు 2025 ఈ నెల 21, 22, 23 తేదీల్లో మహారాష్ట్ర నాందేడ్‌లో జరగబోతున్నాయి. ఈ సభలను వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, కూలీ హాజరై జయప్రదం చేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు డిపి పోలయ్య పిలుపునిచ్చారు. బుధవారం సైదాపురంలోని అఖిల భారత రైతు కూలీ సంఘం కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాటాడుతూ అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం కార్పొరేట్ దిగ్గజం ఎలాన్ మాస్క్‌కు సేవ చేస్తున్నట్లు మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు దాసోహం చేస్తుందని విమర్శించారు. 2020 సంవత్సరంలో మూడు నల్ల చట్టాలను వ్యవసాయ రంగంలో తీసుకొచ్చి కార్పొరేట్లకి అప్పగించడానికి ప్రయత్నిస్తే లక్షలాది మంది రైతాంగం ఢిల్లీని చుట్టుముట్టి 16నెలల పాటు ఉద్యమించి 750మంది రైతులు అమరులైనారు అన్నారు. మహోన్నత పోరాటం ఫలితంగా మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకుంది అన్నారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత డిజిటల్ అగ్రిమిషన్, నూతన అగ్రికల్చర్ విధానాల పేరుతో దొడ్డిదారిన వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేస్తున్నారన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 2.51 శాతం మాత్రమే కేటాయించారని రైతాంగ సబ్సిడీలకు కోత విధించారని అన్నారు రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 9నెలలు గడిచినా అన్నదాత సుఖీభవ పథకం కింద ఇచ్చే 20 వేలు ఇవ్వకుండా రైతాంగాన్ని కౌలు రైతులను మోసం చేస్తున్నారు. సోమనాథ్ కమిషన్ సిపార్సుల ప్రకారం కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, నక్సబరి, శ్రీకాకుళం గోదావరిలో, ప్రతిఘటన పోరాటాల స్ఫూర్తితో దున్నేవానికి భూమికై పోరాడాలని అన్నారు. సీలింగ్, బంజరు, మిగులు భూములు, ఫారెస్ట్ భూములను దళితులకు ఆదివాసీలకు, ప్రజానీకానికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐయఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కె.రమేష్, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి యం.అంకయ్య, నాయకులు పందిటి వేణయ్య, ఐయప్టియు జిల్లా నాయకులూ చంగల్ రావు, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు మమత, ఇందిరమ్మ, యశోదమ్మలు పాల్గొన్నారు.

సునీతా విలియమ్స్ రాక అద్భుత విజయం

విశాలాంధ్ర - కొండాపురం: అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీత విలియమ్స్, బుచ్ విల్ మోర్ సహా మరో ఇద్దరు వ్యోమగాములను ఐఎస్ఎస్ నుంచి భూమి మీదకు సురక్షితంగా రావడంలో నాసా, స్పేస్ఎక్స్ బృందాల కృషి అభినందనీయమని, ఇది విజ్ఞాన శాస్త్రం సాధించిన ఒక అద్భుత విజయమని సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పేస్ ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ వ్యోమ నౌక 'ఫ్రీడమ్'వారిని బుధవారం తెల్లవారు జామున గం.3:27కు సురక్షితంగా పుడమికి తీసుకువచ్చింది. సునీత విలియమ్స్ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాయడం ప్రధాని ఆందోళనను తెలియజేస్తుందన్నారు. వారు మనతో పంచుకునే 286 రోజుల అంతరిక్ష అనుభవాలు అంతరిక్ష ఔత్సాహిలకు ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. సునీత విలియమ్స్ బృందం రాక కోసం ప్రతి భారతీయుడే కాక యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిందని తెలిపారు.

సౌతమోపూర్‌లో సినిమా షూటింగ్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు రూరల్ మండలం లోని సౌతమోపూర్ గ్రామంలోని గ్రామదేవత మోపురమ్మ దేవాల యంలో ఫోర్ పిల్లర్స్ ఫిలిమ్ హౌస్, ప్రొడ క్షన్ నెంబర్ 1 బ్యానర్ పై నూతన సినిమా ముహూర్తం షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా ప్రవీన్ బండా డైరెక్షన్ చెయ్యగా హీరో రణధీర్, హీరోయిన్ అనక,విల్లన్ మట్ట శ్రీనులపై సన్నివేశాలను చిత్రికరించారు. అనంతరం నిర్మాతలు.ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఈశ్వర్, పి.వెంకీ దొమ్మరాజు, అల్వారి రవి ప్రకాష్ మాట్లాడుతూ ఈ చిత్ర కథాంసం 1980లో ఒక గ్రామంలో జరిగిన సంఘటనల అనుగు ణంగా జరిగిందని, కావున దానికి తగినట్లు నెల్లూరు పరిసర గ్రామాలలో వున్న ప్రాం తాలలో చిత్రనిర్మాణం చేపట్టాముఅని లవ్, రొమాంటిక్, క్రైమ్, త్రిల్లర్ డ్రామాగా ప్రజల మనసులు చొరగొనే విధంగా నిర్మిస్తున్నాం అని, అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటుందని ఆశభావన్నీ వ్యక్తం చేసారు. సౌతమోపూర్ నరసింహాకొండ, కొండ్లపూడి, మారుపురు, బుచ్చిరెడ్డిపాలెం, పార్లపల్లి, గంగపట్నం తదితర గ్రామాలలో రాబోయే 25రోజుల పాటు షూటింగ్ నిర్వహించ్చునున్నట్లు పేర్కొన్నారు. కో ప్రొడ్యూసర్స్ కె.ఈశ్వర్, కరెడ్డి నాగిరెడ్డి పముజుల నవీన్ కుమార్ గ్రామ నాయకులు గ్రామ పెద్దలు వి.సుధాకర్, టి.రామయ్య, పి.కామేశ్వరరావు, చిత్ర యూనిట్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పీఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయాలని పెన్షనర్ల వినతి



విశాలాంధ్ర - ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడు లోని తాసిల్దార్ కార్యాలయంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితమే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయవలసి ఉండగా ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడంపై వారు అభ్యంతరం తెలుపుతూ త్వరితగతిన పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి వారికి రావలసిన బకాయిలను వెంటనే ఇప్పించాలని కోరారు.కొందరు రిటైర్డ్ ఉద్యోగులు పిఆర్సి బకాయిలు తీసుకోకుండానే మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారుకావున దయచేసి త్వరితగతిన పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి తమను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి బివి రావు కోశాధికారి ఆవుల వెంకటేశ్వర్లు ,మెహరాలి ,యేకోళ్ళు. ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సింహపురి ఉగాది మహోత్సవం గోడపత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు టీవీఎస్ కళ్యాణ సదన్ నందు బుధవారం సింహపురి ఉగా ది ఉత్సవ సమితి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సం దర్భంగా సింహపురి ఉగాది ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ సివిసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శివాజీ సెంటర్ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం టీవీఎస్ కళ్యాణ సదన్ సంయుక్తంగా ఉగాది ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉగాది మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సనాతన ధర్మంలో ఉగాదిని సంవత్సరానికి తొలి రోజుగా పండుగను చేసుకుంటున్నామని షడ్రుచులనూ ఆస్వాది స్తున్నామని పేర్కొంటూ,తెలుగు సాంప్రదాయాలను విశిష్టతను రేపటి తరానికి అందిస్తూ తెలుగు విశ్వావసు నామ సంవత్సర ఉగాది మహోత్సవాలు మార్చి 30వ తేదీనఘనంగా శివాజీ సెంటర్ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద ఉదయం నుంచి సాంప్రదాయంగా, సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమ వివరాలతో గోడ పత్రికలు కరపత్రికలనుఆవిష్కరించారు. కార్యనిర్వహక అధ్యక్షులు టీవీఎస్ కళ్యాణ్ సదన్ మేనేజింగ్ ట్రస్టీ దేశభట్ల మణిరత్నం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టీవీఎస్ కళ్యాణ సదన్ నం దు ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం వరసిద్ధి వినాయక స్వామి వారి దేవ స్థానం వద్ద మిత్రులతో కలిసి ఉగాది మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉదయం ఏడు గంటల నుండి గోపూజ, గణపతి అభిషేకము,అర్చనలు, ఉగాది పచ్చడి ప్రసాద వితరణలు ,సాయంత్రం నాలుగు గంటలకు పలు భజన మండళ్ళచే కోలాట ప్రదర్శనలు శాస్త్రీయ సంగీత కచేరీలు వుంటాయి. సాయంత్రం 6గంటలకు మహాదీపారాధన, పంచాంగ శ్రవణం, వేద ఆశీర్వాదం తదుపరి పలువురి ప్రముఖుల సమక్షంలో పరమహంస పరి పరివ్రాజకాచార్య శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య సంస్థానాద్విశ్వరులు విద్యారణ్య భారతి మహాస్వామి వారిచే అనుగ్రహ భాషణం, ఉగాది ఆశీర్వచనం జరుగుతుందన్నారు. భక్తులందరికీ ఉగాది ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. అధ్యక్షులు బి ఎస్ రంగరాజన్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో జరిగే ఈ ఉగాది మహోత్సవ కార్యక్రమానికి నగర ప్రజలకు ప్రతి దేవస్థానంలో ధార్మిక సంస్థల తో కలిసి భక్తులందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలుగు సాంప్రదాయ వస్త్రధారణతో సామూహికంగా ఉగాది మహోత్సవాలను జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి సురేంద్ర రెడ్డి సింహపురి ఉగాది ఉత్సవ సమితి నూతన కార్యవర్గ కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ సివి సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులుగా ఆడిటర్ సివి సుబ్రహ్మణ్యం, పిట్టి సత్య నాగేశ్వరరావు, అధ్యక్షులుగా బిఎస్ రంగరాజన్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా టీవీఎస్ సత్రం మేనేజింగ్ ట్రస్టీ దేశభట్ల ఫణి రత్నం, ప్రధాన కార్యదర్శులుగా హర్షవర్ధన్, జగన్‌లతో పాటు పలువురు ప్రత్యేక ఆహ్వానితులుగాను కమిటీ సభ్యులుగాను ఉగాదిమహోత్సవం విజయవంతం అయ్యేందుకు పనిచేస్తారని ప్రకటించారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, ఉమాదేవి, జయలక్ష్మి, నీలి రాఘ వ, సుబ్రహ్మణ్యం, భాస్కర్ రావు, బాలసుబ్రమణ్యం, వాసుదేవరావు, మధుసూదన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - వరికుంటపాడు: తెడ్డుపాడు- నరవాడ జాతీయ రహదారి ప్రాంతంలో మం గళవారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమా దంలో తెడ్డుపాడు ఎస్సీ కాలనీకి చెందిన మే లింగి సురేష్ (32) ఘటనా స్థలంలోని మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నది.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - కలువాయి: మండలంలోని తోపుగుంట గ్రామ సమీపంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న, 11బస్తాలు సుమారు 500కేజీలు గల అక్రమ రేషన్ బియ్యాన్ని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - కావలి: నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆఫీసు ప్రాంగణంలో ఉన్న తిక్కన భవనం లో మంగళవారం ఉదయం జరిగిన సమావేశంలో జిల్లా అధికారులు, జిల్లా ఎస్పీ అండ్ యస్.టి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా కలెక్టర్ మరియు జిల్లా యస్.పి.హాజరై షెడ్యూల్ కులాలు, తెగలకు సంబంధించిన కేసులలో ఎలాంటి సమస్యలు , నివారణలు ఎలా వున్నాయ. అని ఆరా తీసారు. ఇక నుంచి ఈ మీటింగ్ ప్రతి మూడు నెలలకోసారి ఖచ్చితంగా నిర్వహిస్తూ వివరాలు సేకరణ చేస్తాం అని, హాస్టలలో మంచి సౌకర్యాలను కల్పించి అక్కడ చదువు చున్న విద్యార్థులకు మంచి ఆహారం అందిస్తామని, హాస్టల్లో జరుగుతున్న అక్రమాలను జిల్లా అధికారులతో కలిసి సమీక్షలు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. ప్రవల్లిక, ప్రభాకర్, యోసేబు, చెంచు క్రిష్ణయ్య , శ్రీరాములు, బషీర్ ,ఐ.సాయి ప్రసాద్, మురళి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

అధ్వానంగా డ్రైనేజీ కాలువలు

- రోడ్లపై పేరుకుపోతున్న చెత్తచెదారం

- అనారోగ్య పాలవుతున్న ప్రజలు

విశాలాంధ్ర - రాపూరు: పట్టణ పరిధిలోని కొత్త హరిజన వాడ ప్రాంతంలో పలు డ్రైనేజీలు కాలవలు అధ్వానంగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు.డ్రైనేజీ కాలవలో చెత్త పేరుకుపోవడంతో రోడ్లు పైనె చెత్త రాత్రుల్లో దోమలు, విషసర్పాలు, విష కీటకాలు సంచారం పెరిగి చిన్నపిల్లలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పూడికతీతలు పనులు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

ధాన్యం దళారులు వైసిపి వాళ్లే

విశాలాంధ్ర - ముత్తుకూరు: రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తగ్గించి కొనుగోలు చేస్తున్నది వైసిపి కి చెందిన దళారులు అని డమ్మాయిపాలెం కూటమి నాయకులు ఆరోపించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీసం గిట్టుబాటు ధర కూడా కొనుగోలు చేసుకోలేని పరిస్థితిలో ప్రభుత్వం చేసిందని సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించడం తగదన్నారు. ఈమెకు బుధవారం పంటపాలెం సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు పడాల నర్సారెడ్డి నివా సంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో మద్దతు ధర 16 వేల రూపాయలు ఉంటే ఐదేళ్ల పాలనలో ఒక్క పర్యాయం మాత్రమే పెంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 2020. 21 ఏడాదిలో రైతులు తాము పండించిన పుట్టి ధాన్యాన్ని ?7,000 అమ్ముకోవా ల్సిన దుస్థితి వైసిపి ప్రభుత్వం లో జరిగిందన్నారు. అలాగే 20 22. 23 ఏడాది ప్రభుత్వం ధర్నా నిర్ణయించినప్పటికీ పుట్టి ధాన్యాన్ని 13 వేలకు మించి కొనుగోలు చేసిన దాఖలు లేవన్నారు. కేవలం ఐదేళ్ల పాలనలో చివరి ఏడాది మాత్రమే ధాన్యం ధరణి మద్దతు ధరకు మించి రైతులు నుండి దళారులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గురువింద సామెత లాగా వైసిపి నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లా డడం విచారకరమన్నారు. తమ ప్రభు త్వం పుట్టి ధాన్యాన్ని 19730 రూపాయ లకు కొనుగోలు చేయాలని మద్దతు ధర ప్రకటించిందని, అయితే దళారులంతా వైసిపి కి చెందిన వారు కాబట్టి తమ ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించాలన్న దురుద్దేశంతోనే మద్దతు ధర కంటే తగ్గించి దాన్ని కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి హామీ పనులకు తమను రానివ్వడం లేదని కొందరు ఆరోపణ చేశారని అయితే వాళ్లంతా ఇళ్లను నిర్మించుకుంటు న్నందున వారికి ఉపాధి హామీ పనులు వర్తించమని ఈ విషయం కూడా నాయకులకు తెలియకపోవడం గోవర్ధన్ రెడ్డికి తెలియక పోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల బీసీ సంఘం అధ్యక్షులు పల్లికొండ సీనయ్య, దువ్వూరు వారి పాలెం ఉప సర్పంచ్ వేల్పుల నాగార్జున యాదవ్, పంటపల్లి సాగునీటి సంఘం డైరెక్టర్లు దువ్వూరు శ్రీధర్ రెడ్డి, దొడ్ల వేణు యాదవ్ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యులు ఆకుల ఈశ్వర్ రెడ్డి, టిడిపి స్థానిక నాయకులు ఇంగిలాల కోటేశ్వరరావు, నరసయ్య పాల్గొన్నారు.

కావలి 1వ పట్టణ పోలీసు వారి సూచనలు

విశాలాంధ్ర - కావలి: సాధారణంగా దొంగలు తాళాలు వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేస్తూ ఉంటారు. కాబట్టి ఇంటి బయట తాళం వేసినట్లు కనిపిస్తే దొంగలకు మనమే స్వయంగా ఇంట్లో ఎవరూ లేరనే సందేశాన్ని ఇస్తున్నాము.?ఎవరైనా ఊరికి వెళ్ళవలసి వస్తే స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరు మరియు పోలీసు శాఖ వారి ఉచిత సర్వీసు అయిన %టాఎమీ% కెమెరాలను ఏర్పాటు చేసి 24 గంటలు ఆ ఇంటిపై నిఘా ఏర్పాటు చేయబడును.?ఇంటికి కూడా సాధారణ తాళం కాకుండా అలారం లాక్ ను ఉపయోగించిన ఎడల నేరస్తులు ఒకవేళ ఇంటి తాళం పగలగొట్టడానికి ప్రయత్నిస్తే అలారం మోగి చుట్టుపక్కల వారిని ఎలర్ట్ చేస్తోంది.?ఇంటి ముందు మరియు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవడం వల్ల నేరం జరిగినా నేరస్థులను పట్టుకోవడం సులభతరమవుతుంది.?మీరు నివసించే ప్రాంతాలు/ కాలనీలలో దొంగతనాలు నివారణ కొరకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలెను.?ఊరికి వెళ్లే వారు తమ యొక్క విలువైన బంగారు, వెండి, డబ్బు వంటి వాటిని బ్యాంకు లాకర్లలలో భద్ర పరుచుకోవడం గాని లేదా బంధువుల వద్ద భద్రపరచుకోవలెను.?ఇంటి బయట పార్క్ చేసే మోటార్ సైకిళ్లకు కూడా అలారం లాక్ వేయడం వల్ల దొంగతనాలు అరికట్ట వచ్చు మరియు దొంగతనం జరిగిన సందర్భంలోనే రెడ్ హ్యాండెడ్ గా దొంగను పెట్టుకోవచ్చు.?బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల కొన్ని లైట్లు వేసి ఉంటే మంచిది.మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే వారిని ప్రశ్నించడం వారి వివరాలు తెలుసుకోవడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత.మీ స్థాయిలో విచారించిన తర్వాత కూడా అనుమానాలు ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా టోల్ ఫ్రీ నెంబర్లు 100/112 లకు గానీ లేక కావలి ఒకటో పట్టణ ఇన్స్పెక్టర్ 9440796312, 9440796335 లకు ఫోన్ చేసి తగిన సహాయం పొందగలరు.

మహిళలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - కావలి: డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వ ర్యంలో ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలోని అంగనవాడీ కేంద్రంలో మహిళలకు, గర్భవతులకు ఆరోగ్య అవగాహన కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని. చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారించుట,లింగవివక్షత గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, గర్భవతులు, బాలింతలు, రక్తహీనతను అధికమించాలని కోరారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు రక్తహీనతను అధికమించడానికి ఐరన్ పొలిక్ సిరప్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, అంగనవాడీ టీచర్ దీనమ్మ గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

ఊటుకూరు భూమి కొనుగోలు పథకం భూములను వెంటనే విముక్తి కల్పించాలి

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర - కావలి: విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో భూమి కొనుగోలు పథకం భూములను వెంటనే విముక్తి చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. మంగళవారం కావలి పట్టణం లోని జర్నలిస్టు క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ 2018 సంవత్సరంలో భూమి కొనుగోలు పథకం కింద చంద్రబాబునాయుడు ప్రభుత్వం విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో భూములు ఇచ్చిందన్నారు. ఆభూములు ఇప్పటికి దళిత లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. 7కోట్ల 45లక్షల 545 రూపాయిలతో రైతులకు 2019లో ఇచ్చారన్నారు. దళితులకు ఇచ్చిన భూములు ఇప్పటికి గ్రామంలోని ఒక రైతు చేతులోనే ఉన్నాయన్నారు. వారం క్రితం లబ్ధిదారులకు 2లక్షల 50వేల రూపాయిలు ఒక్కొక్క లబ్ధిదారుడికి ఎస్సి కార్పొరేషన్ వారు నోటీస్ అందించారన్నారు. అయినప్పటికి ఈ భూములు విముక్తి చేయలేదన్నారు. ఆ పెద్ద రైతు రాష్ట్రంలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలో చేరడం వలన రెవెన్యూ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదన్నారు. ఈవిధంగా దళితులకు అన్యాయం జరుగుతుందన్నారు. అల్లూరు సబ్ రిజిస్టార్ ఆఫీస్లో కూడా రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారన్నారు. అయినా సరే ఆ భూములు దళితుల చేతుల్లో లేవన్నారు. రెవెన్యూ అధికారులందరికి తెలియచేసినా ఆ భూముల వైపు తొంగి కూడా చూడటం లేదన్నారు. ఈ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, భూస్వాముల బెదిరింపుల వలన దళితులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆభూముల వలన ఆ రైతు 50కోట్ల వరకు సంపాదించుకొన్నారన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమంలో అర్జీలు అందచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో డి పాపారావు, అద్దంకి కార్తీక్, ఎంఆర్పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, జెడ్డా వాసు, పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - ముత్తుకూరు: పదవ తరగతి రాస్తున్న విద్యార్థుల కోసం ముత్తుకూరులోని ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జనసేన సర్వేపల్లి నియోజక వర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులందరికీ వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ఎగ్జామ్ రాసి బయటకు వచ్చే పిల్లలకి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కుటమీ ప్రభుత్వం చదువుకునే పిల్లలందరికీ కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందించడంలో వెన్నంటి ఉంటుంది. పదవ తరగతి అనేది మొదటి మెట్టు కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ప్రశాంతంగా పరీక్షలు రాయండి మంచి మార్కులను సాధించండి రాబోయే రోజుల్లో నియోజక వర్గానికి మంచి పేరు తీసుకు వస్తారని జిల్లాకి రాష్ట్రానికి కూడా మంచి పేరు తీసుకు వస్తారని తెలిపారు. మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కసారి పదవ తరగతి పరీక్షల రాసే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ సకాలంలో స్కూల్కి పరీక్ష టయానికి చేరుకోండి. ఎక్కడ కూడా టెన్షన్ పడవద్దు అదేవిధంగా పిల్లలు ఎగ్జామ్ రాసే వాళ్ళు ఎవరు అయినా చెయ్యెత్తి లిఫ్ట్ అడిగితే ఆపి లిఫ్ట్ ఇవ్వమని మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, సందూరి శ్రీహరి, ఆంజనేయులు, రహమాన్ ,తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని బహుజన ప్రజా సంఘం అధ్యక్షుడు, యువ న్యాయవాది ఇర్ల వెంకటం మణయ్య ఎస్సై బ్రహ్మయ్యను కోరారు. బుధవారం దర్గా మిట్ట ఎస్సై బ్రహ్మయ్యను బహుజన ప్రజాసంఘాల నాయకుడు వెంకట రమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని తెలిపారు. తల్పగిరి రంగనాయకుల స్వామి బ్రహ్మోత్సవాల్లో పోలీసుల పనితీరు చాలా బాగుందని వెంకటరమణయ్య పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల విధుల్లో 3 టౌన్ సీఐ దశరథ రామయ్య పర్యవేక్షణలో భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీసులు అంత పకడ్బందీగా విధులు నిర్వహించారని, అలాగే ఎస్సై బ్రహ్మయ్యను పలువురు భక్తులు అభినందించారని వర్షం వ్యక్తం చేశారు. ఎస్సై ని కలిసిన వారిలో బలిజ సంఘం నాయకుడు అమిరిశెట్టి కొండలరావు తదితరులు ఉన్నారు.